
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 313 | శనివారం 20 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-

## చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ

# క్లీన్ చేస్తాం









**కూటమి వచ్చేవరకూ పల్నాడులో ప్రజాస్వామ్యం లేదు**

**ఉద్యమంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహిత ఏపీ**

**మాచర్లలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు**

**(అంకుశం ప్రతినిధి, మాచర్ల, సెప్టెంబర్ 20):** చెత్తనే కాదు.. చెత్త రాజకీయాలను కూడా క్లీన్ చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాజకీయ ముసుగులో రౌడీయిజం, నేరాలు, ఘోరాలు చేస్తే చూస్తూ ఊరుకోమని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. శనివారం పల్నాడు జిల్లా మాచర్లలో స్వర్ణాంధ్ర%-% స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు కాలుష్య రహితంగా - మిగతా2లో

# రైతులకు ఇబ్బందులు రానీయం



**ఉల్లి రైతులను ఆదుకున్నందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు**

**రాష్ట్ర మంత్రి టి.జి భరత్**

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 20):**

కష్టాల్లో ఉన్న ఉల్లి రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. ఉల్లి పండించిన ప్రతి రైతుకు హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం పట్ల టి.జి భరత్ కతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. హెక్టారుకు రూ.50వేలు ఆర్థిక సహాయం చేయాలన్న నిర్ణయంతో ప్రభుత్వంపై వంద కోట్ల రూపాయలకు పైగా భారం పడినప్పటికీ సీఎం చంద్రబాబు వెనక్కు తగ్గకుండా రైతులకు మేలు చేసేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా 24,218 మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. రైతులకు మేలు చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు ప్రభుత్వంపై - మిగతా2లో

# బీసీ సంక్షేమ శాఖకు బంగారు స్కోచ్ అవార్డు

**పోటీ పరీక్షల్లో బీసీ యువతకు ఉచిత శిక్షణకు గుర్తింపు**

**అవార్డు అందుకున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత**

**అమరావతిలో 5 ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మాణం**




**(అంకుశం ప్రతినిధి, న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20):** వెనుకబడిన తరగతులకు గౌరవ ప్రదమైన జీవనంతో పాటు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ యువతకు ప్రభుత్వ నిర్వహణలో భాగస్వామ్యం కల్పిస్తూ అధిక ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాల అందించడమే తమ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. న్యూఢిల్లీలోని ఓక్ హాల్ లో శనివారం జరిగిన స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. పోటీ పరీక్షల్లో బీసీ నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గానూ సోషల్ జస్టిస్ సెక్యూరిటీ విభాగంలో బంగారు స్కోచ్ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. అన్న ఎన్టీఆర్ వెనుకబడిన తరగతులను - మిగతా2లో

### సానా సతీష్, విజయవాడ

# ఉత్సవ్‌కు రండి

**ఢిల్లీలో సానా సతీష్ కుఆహ్వాన పత్రిక అందజేసిన ఎంపీ కేశినేని శివనాథ్**



**అంకుశం ప్రతినిధి అమరావతి సెప్టెంబర్ 20**

విజయవాడలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్ కు విచ్చేయాల్సిందిగా రాజ్య సభ ఎంపీ సానా సతీష్ బాబు, అమలాపురం ఎంపీ హరీష్ బాలయోగిలను విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్ ఆహ్వానించారు. ఢిల్లీలో శనివారం ఎంపీల నివాసంలో వారిని కలిసి విజయవాడ ఉత్సవ్ ఆహ్వాన పత్రిక అందజేశారు. విజయవాడ సాంస్కృతిక విలువలను ప్రోత్సహిస్తూ స్థానిక సంప్రదాయాల వైభవాన్ని దేశ వ్యాప్తంగా పరిచయం చేయటమే విజయవాడ ఉత్సవ్ లక్ష్యమని వారికి ఎంపీ కేశినేని శివనాథ్ వివరించారు. విజయవాడ ఉత్సవ్ నగరానికే కాకుండా మొత్తం ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే వేదికగా నిలవనుందని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ ఉత్సవ్ కు తప్పనిసరిగా హాజరవుతామని ఎంపీలు ఇరువురు ఎంపీ కేశినేని శివనాథ్ కు తెలిపారు.

# ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు



**సీజనల్ వ్యాధులు గతంలో కన్నా తగ్గాయి**

**పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి**

**సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

# ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

**నవంబర్ 14, 15 తేదీల్లో వైజాగ్‌లో సిఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి**

**మంత్రి కందుల దుర్గేష్**



# ఏపీ పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆహ్వానం

**(అంకుశం ప్రతినిధి, బెంగళూరు, సెప్టెంబర్ 20):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటక, ఆతిథ్య రంగాలకు స్వర్గధామం అని, ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని, హొటళ్లకు అన్ని విధాల తోడ్పాటు అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లకు స్పష్టం చేశారు. బెంగుళూరులోని హొటల్ కాన్రాడ్ లో సెప్టెంబర్ 18%-%20 వరకు జరిగిన ది ఫెడరేషన్ ఆఫ్ హొటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా 55వ వార్షికోత్సవంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, నోడల్ ఆఫీసర్ (పెట్టుబడులు) సత్యప్రభ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సుస్థిర పర్యాటక అభివద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, నూతన పర్యాటక పాలసీ 2024%-%29, ఏపీ పర్యాటకానికి పారిశ్రామిక హోదా, పర్యాటక రంగంలో పెట్టుబడుల అవకాశాలను ఏపీ బృందం వివరించింది. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 55వేల గదుల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. విభిన్న పర్యాటక ప్రక్రియల్లో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రాంతమని పేర్కొన్నారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతత్వంలో ఏపీని పర్యాటకుల ప్రధాన గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నామన్నారు. పర్యాటక, అతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టే ఇన్వెస్టర్లకి భరోసా ఇచ్చే బాధ్యత తమది




అని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. అనంతరం ఏపీలో పర్యాటక పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా హిల్టన్, తమరా లెజర్, ది పోస్టార్డ్ హొటల్, రాడిసన్, సీషెల్ హొటల్స్ అండ్ రిసార్ట్స్, మారియట్ ఇంటర్నేషనల్, అట్మాస్పియర్ కోర్, స్టెర్లింగ్ హాస్పిటాలిటీ, క్లార్క్స్ ఎక్సోటికా, వైస్రాయ్, వండర్లా అమ్యూజ్మెంట్ పార్కులు, జీఆర్టీ హొటల్స్, పాపీ హొటల్స్, ప్రమోద్ గ్రూప్, రామాడా వంటి 40 మంది ప్రముఖ హొటల్ %-% హాస్పిటాలిటీ, రిసార్ట్స్, అమ్యూజ్మెంట్ పార్కుల ప్రతినిధులను ఆహ్వానించారు. అంతేగాక నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే సిఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాలని ఆహ్వానించారు.

# స్వచ్ఛమైన నీటితోనే విద్యార్థులకు శారీరక ఆరోగ్యం

**పరిశుభ్రమైన తాగునీరు అందించడం అభినందనీయం**

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్**

**కోరుట్ల :** పరిశుభ్రమైన తాగునీరు విద్యార్థులకు అందించడం అభినందనీయమని, స్వచ్ఛమైన తాగునీటితోనే శారీరక ఆరోగ్యం అని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ అన్నారు. కోరుట్ల ప్రభుత్వ గడి ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ఫిల్టర్ అందించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు అందించడం హర్షణీయం అన్నారు. అందరి ఆరోగ్యంగా ఉంచాలనే ఆలోచన లయన్స్ క్లబ్ నిర్వాహకులకు రావడం అభినందనీయమన్నారు. గోనెపల్లి వీరయ్య గౌడ్-వజ్రమ్మ జ్ఞాపకార్థం వారి కూతుళ్ళు, అల్లుళ్ళు గరుగుల మంజుల సదానంద్, గడ్డమీది లహరి ? సునీల్ కుమార్ రాధాకృష్ణ దంపతులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ ఏదో ఒక రూపంలో సేవ చేయాలనే సంకల్పంతో కోరుట్ల లయన్స్ క్లబ్ ముందుకొచ్చిందన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి మాట్లాడుతూ సర్వరోగాలు మలినమైన నీరు తాగడంతోనే వస్తున్నాయని స్వచ్ఛమైన నీరు విద్యార్థులకు అందించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలనేదే లయన్స్ క్లబ్ ప్రజాసేవకు ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. స్వచ్ఛమైన నీరు విద్యార్థులు, టీచర్లకు అందిస్తున్నామని




తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏలేటి లక్ష్మారెడ్డి, కోశాధికారి నల్ల గంగాధర్, లయన్స్ గుంటుక సురేష్ బాబు, ఆడెపు మధు, అల్లాడి ప్రవీణ్, పోతని ప్రవీణ్, అజయేంధర్ రావు, మంచాల జగన్, నరేందర్, పిడుగు గుణాకర్ రెడ్డి, పడాల నారాయణ గౌడ్, గంగుల రాజశేఖర్, కల్లెం గంగా రెడ్డి , వేంకట్రాములు, హెచ్ఎం నునావత్ రాజు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక

**జగిత్యాల :** బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక ఆనిజగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత అన్నారు.శనివారంజగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో విద్యార్థినులు, అధ్యాపక సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. గౌరమ్మ పూజ ద్వారా మహిళల ఆధ్యాత్మిక శక్తి, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని, వేర్వేరు రకాల పువ్వులతో బతుకమ్మను అలంకరించడం ప్రకృతి పట్ల గల గౌరవానికి ప్రతీక అని వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ మాట్లాడుతూ బతుకమ్మ ప్రతి మహిళకు సంబంధించిన పండుగ మాత్రమే కాకుండా, సమాజాన్ని కలుపుకునే వేదిక అని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ఉత్సవమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేసి వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను వలయాకారంలో చుట్టూ ఆడుతూ సాంప్రదాయాన్ని




ప్రతిబింబించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, లెఫ్టినెంట్ పి.రాజు, గోవర్ధన్ సాయి మధుకర్, కే శ్రీనివాస్ లైబ్రేరియన్ కే సురేందర్ దివ్యరాణి, డాక్టర్ మహేష్ స్వరూప, సుప్రియ, కవిత రజిత, వేణు, గట్టయ్య ,పవన్ కళ్యాణ్, ప్రమోద్, ఏవో అరవింద్, నీరజ గణేష్ , ప్రభు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా బతుకమ్మను ఘనంగా నిమజ్జనం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మొక్కలు నాటండి

**తల్లిలాగా కాపాడండి**

**జగిత్యాల డి. ఎఫ్. వో రవి ప్రసాద్**

**జగిత్యాల, సెప్టెంబర్ 20:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలను నాటడమే కాకుండా కన్న తల్లిలా కాపాడుకోవాలని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ అన్నారు. శనివారం కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ఏక్ పేడ్ అప్నే మాకే నాంపే లో భాగంగా వంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికియ్ ముఖ్య అతిథిగా హాజరైన డి. ఎఫ్. వో మాట్లాడారు. పర్యావరణ అసమతుల్యతతో మానవాలికి ముప్పు తొలిగిపోలేదన్నారు. ఓజోన్ పోర పై కార్బన్ మోనాకసైడ్ ప్రభావం ఇంకా పడుతూనే ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ తమందరి బాధ్యత గా భావించి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అప్నే మాకే నాంపే ఏక్ పేడ్ అనే అద్భుత పథకాన్ని తెచ్చిందన్నారు. తల్లిని ఎంతగా ప్రేమిస్తామో అదే తరహాలో నాటిన మొక్కను ప్రేమిస్తూ పెంచి పెద్దగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపివో, స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, ఆ పాఠశాల హెచ్. ఎం. స్వరూపారాణి, ఉపాధ్యాయులు రమేష్, తోపాటు పలువురు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తై బజార్ వేలం రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ దే.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల కూరగాయల మార్కెట్లో తై బజార్ వేలంను రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లోని కూరగాయల, మాంసం మార్కెట్ ను శనివారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు చెందిన కూరగాయల వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని గమనించి తన హయాంలో విజిటేబుల్ మార్కెట్ తై బజారు వేలంను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా అయన కూరగాయల విక్రేతలు, రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి మార్కెట్ లో కూరగాయలు విక్రేతలకు ఫ్యాన్స్, లైట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.


## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**క్రీడలతోనే శరీరక దృఢత్వంజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలోజిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన

## చెత్తనే కాదు..చెత్త రాజకీయాలనూ క్లీన్ చేస్తాం

-మొదటిపేజీ తరువాయి



మార్చేందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఫ్రీ ఏపీ ఉద్యమం చేపట్టాం. ఈ ఉద్యమం ద్వారా 2026 జూన్ నాటికి రాష్ట్రాన్ని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ రహితంగా మారుస్తాం. మాచర్లలో స్థానిక చెరువు వద్ద పేరుకుపోయిన చెత్త తొలగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. చెరువు గట్టు, పరిసర ప్రాంతాల్లో బహిరంగంగా ఉన్న చెత్తను, గట్టు వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను మున్సిపల్ కార్మికులతో కలిసి సీఎం తొలగించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సీఎం సందర్శించారు. సఫాయి కార్మికులు, వైద్య సిబ్బందితో ముఖ్యమంత్రి సంభాషించారు. వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. డ్వాక్రా మహిళా సంఘాలకు రూ.52 కోట్ల విలువైన చెక్కును అందించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక మాచర్ల ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారని మిమ్మల్ని చూస్తుంటే అర్థం అవుతోంది. రాజీవ్ గాంధీ హత్య జరిగినప్పుడు మాచర్లలో రౌడీలు, ముఠా నేతలు స్థానిక ప్రజల ఆస్తులను ధ్వంసం చేశారు. ఎన్నో ఏళ్లుగా మాచర్లలో ప్రజాస్వామ్యం లేదు. ఎన్నికలు లేవు. గత ప్రభుత్వంలో నేను మాచర్ల రాకుండా నా ఇంటికి తాళ్లు కట్టారు. ఆ తాళ్లతో వాళ్లు ఉరితాళ్లు వేసుకున్నారు. 'స్వర్ణాంధ్ర%-%స్వచ్ఛాంధ్ర'కోసం పల్నాడుకు వచ్చాను. స్వచ్ఛాంధ్ర అంటే చెత్తను తొలగించి రాష్ట్రాన్ని పరిశుభ్రంగా చేయడం. గత ప్రభుత్వం లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను రోడ్లపై వదిలేసి పోయింది. చెత్తపైనా పన్ను వేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త పన్నుతో పాటు వారు వదిలివెళ్లిన చెత్తనూ తొలగించాం. పల్నాడు జీవనాడి, 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు, 1 లక్ష మందికి తాగునీరు అందించే వరికపుడిశెలను పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సీఎం మాట్లాడుతూ 'ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే వాటిని పూర్తి చేసే అవకాశం భగవంతుడు నాకిచ్చాడు. వరికపుడిశెల మొదటి దశలో 1.54 టీఎంసీలు, రెండో దశలో 6.32 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. పోలవరం పనులు నేను 74 శాతం పూర్తిచేస్తే గత ఐదేళ్లలో ఒక వ్యక్తి వచ్చి దానిని ధ్వంసం చేశాడు. ప్రజా వేదికతో కూల్చివేత మొదలు పెట్టి పోలవరం డయా ఫ్రాంవాల్ కొట్టుకు పోయేలా చేశారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖకు బంగారు స్కోచ్ అవార్డు

-మొదటిపేజీ తరువాయి

అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా ప్రోత్సాహించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు బీసీలను రాజ్యాధికారంలో భాగస్వాములను చేశారు. అభివద్ధి అట్టడుగు వర్గాలకు తీసుకెళ్లినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని నరేంద్రమోడి భావిస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడి, సీఎం చంద్రబాబు నాయుడు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో మెగా డీస్సీకి ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా బీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా నిర్వహించిన శిక్షణా కేంద్రాల్లో 1,674 మందికి, ఆన్ లైన్ ద్వారా మరో 4,774 మందికి ఇలా మొత్తం 6,470 మందికి ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఇటీవల నిర్వహించిన మెగా డీఎస్సీలో శిక్షణ పొందిన వారిలో 246 మంది బీసీ అభ్యర్థులు టీచర్లగా ఎంపికయ్యారన్నారు. విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా 83 మందికి సివిల్ సర్వీసెస్ ఉచిత కోచింగ్ అందజేయగా, వారిలో గ్రూప్ 2 మెయిన్స్ కు 12 మంది, ఆర్.ఆర్.బి లెవల్ %-% 1కు పది మంది ఎంపికయ్యారన్నారు. ఎఫ్.ఆర్.వో ప్రిలిమ్స్ కు ఇద్దరు, మెయిన్ కు ఒకరు అర్హత సాధించారన్నారు. పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగాలకు మరో మరో ఆరుగురు, ఆర్.ఆర్.బి లోకో పైలట్ గా మరో అభ్యర్థి ఎంపికయ్యారన్నారు. మరికొన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు మరికొందరు అర్హత సాధించారన్నారు. బీసీ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ అందజేసినందుకు గాను ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు బీసీ సంక్షేమ శాఖకు ప్రకటించడంపై మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. అవార్డు స్ఫూర్తితో మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు. రాబోయే కాలంలో బీసీ యువతకు అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందివ్వనున్నామన్నారు. అమరావతిలో అయిదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ నిర్మించనున్నామన్నారు. విశాఖ, రాజమండ్రి, తిరుపతి, అనంతపురంలో మెగా బీసీ స్టడీ సర్కిళ్లను నిర్మించే ఆలోచన ఉందన్నారు. అంతకుముందు స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చార్, ప్రొఫెసర్ మహేందర్ దేవ్ చేతుల మీదుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు రానీయం

-మొదటిపేజీ తరువాయి

బురదజల్లుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఉల్లి ధరలు పతనమైనప్పటికీ పట్టించుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం రైతు శ్రమకు గౌరవం ఇచ్చి న్యాయమైన ధరలు రావడానికి కషి చేస్తోందన్నారు. పంటలకు ధరలు పడిపోతే ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. ఏడాదికి రూ.20వేలు పెట్టుబడి సాయం ఇస్తామన్న విధంగానే మొదటి విడతలో రూ.7వేలు జమచేశామన్నారు. ఉల్లి రైతులకు అండగా నిలబడేందుకు కిలో రూ.12 చొప్పున ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేశామన్నారు. ఇప్పుడు హెక్టారుకు రూ.50వేలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు ఆయన తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో కూడా ఉల్లి రైతులకు మద్దతు ధర ఇచ్చి ఆదుకున్నారని మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.


# ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు

**(అంకుశం, నూజివీడు, సెప్టెంబర్ 20):**

ప్రజారోగ్యానికి ఏటా రూ. 25 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. స్వచ్ఛ ఆంధ్ర%-% స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నూజివీడు పట్టణ ఉర్దూ పాఠశాల ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా విద్యార్థులచే మొక్కలు పాటించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మంత్రి పార్థసారధి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గతం కన్నా తగ్గాయి. వ్యాధులకు మూలం అపరిశుభ్ర వాతావరణమన్నారు. ప్రజలంతా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించకపోవడం అన్నారు. పరిసరాల అపరిశుభ్రంగా, డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తిచెంది మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా, డెంగ్యూ వంటి విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ శుభ్రం పాటిస్తే వ్యాధులు దరిచేరవన్నారు. పరిశుభ్రత ప్రతీ ఒక్కరి జీవితంలో భాగంగా కావాలని, ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, పరిసరాల పరిశుభ్రతను కూడా పాటించినప్పుడే వ్యాధులు మన దరిచేరవని, అనారోగ్యానికి గురికానివారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ బి. వినూత్న తహసీల్దార్ భద్రు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్.

- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం
- ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం.




**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 20:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శీలంవారి సావరం గ్రామంలో పాల్గొని ప్లాస్టిక్ రహిత సమాజానికి కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ తయారు చేస్తుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పౌరులంతా భాగస్వామ్యం కావాలన్నారు. అలాగే ప్లాస్టిక్ నియంత్రణలో ప్రజలు ముందుకు రావాలని కోరారు. మన జీవితాల్లో ప్లాస్టిక్ ఓ భాగం అయిపోయిందని, ప్లాస్టిక్ అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయాలపై దృష్టిసారించాలని కోరారు. ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ప్లాస్టిక్, ఫ్లెక్సీల వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయిందన్నారు. ప్లాస్టిక్ తో సమాజానికి ముప్పు ఉందని, విద్యార్థులు, విద్యావంతులు ఈ విషయమై విస్తృత ప్రచారం చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా చూడాలని కోరారు. ప్రభుత్వం నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్, కూటమి పార్టీ నాయకులు సలాది నాయుడు మాస్టర్, ఉండవిల్లి శివ, కడియాల రాఘవన్, చందమామ వాసు, కంచుమర్తి బాబూరావు, బుంగా రాజు తదితరులు పాల్గొన్నారు.

# మీ కృషి వల్లనే మా జీవితాల్లో వెలుగులు







- అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ కి కృతజ్ఞతలు తెలియజేసిన కానిస్టేబుల్
- టీచర్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు...పదోన్నతి పొందిన ఏఎస్సైలు

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 20 :** పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచాలని ప్రమోషన్లు పొందిన వారు ప్రజలకు సేవ చేస్తూ జాగ్రత్తగా పని చేయాలని నూతనంగా ఉద్యోగంలో చేరే వారు టీచర్లు మంచిగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ సూచించారు. మీరు చూపిన చొరవ కృషి వల్ల మా జీవితాలు నిలబడ్డాయంటూ జిల్లా ఎస్పీ జగదీష్ గారిని ప్రశంసించిన అభ్యర్థులులి జిల్లా పోలీస్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ స్టడీ సెంటర్ & డిజిటల్ లైబ్రరీ లో ప్రిపేర్ అయిన వారు మరియు పోలీస్ పరేడ్ మైదానంలో సాధన చేసిన వారిలో 48 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయిపోలీసు కానిస్టేబుళ్లుగా జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురికి టీచర్ ఉద్యోగాలు రావడం జరిగిందిఉమ్మడి అనంతపురం జిల్లాలో 1993 మరియు 1995 బ్యాచ్ లకు చెందిన 36 మందికి హెడ్ కానిస్టేబుళ్ల నుండి ఏఎస్సైలుగా పదోన్నతి కల్పించారుఈ మూడు కోవలకు చెందిన వీరంతా జిల్లా ఎస్పీని జిల్లా పోలీసు కార్యాలయంలో ఈరోజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారుఉద్యోగాలు సాధించడం అభినందనీయం... అంకితబావం, పారదర్శకతతో కూడిన విధులు అందించాలని సూచించారులి పదోన్నతులలో చొరవ మరియు ఉద్యోగాల సాధనలో అభ్యర్థులకు సహకారం అందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ కి జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , గాండ్ల హరినాథ్ , సరోజలు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఆరోగ్య జిల్లా అందరి బాధ్యత.!

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి



**పోరుమామిళ్ల /కడప, సెప్టెంబర్, 20(అంకుశం పత్రిక) :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగంగా వైఎస్ఆర్ కడప జిల్లాను కాలుష్య రహిత ఆరోగ్య జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అన్నారు. శనివారం కడప కలెక్టరేట్ ప్రాంగణంలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర, స్వచ్ఛ దివస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి 3వ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ దివస్ కార్యక్రమంతో స్వచ్ఛత వైపు అడుగులు వేయాలన్నారు. హరిత కడప సాధన కోసం జిల్లాలోని కడప నగరంతో పాటు అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీల్లో విరివిగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని, తడి పొడి చెత్తలపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని దాని పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. మన జిల్లాను ఆరోగ్య జిల్లాగా కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని అన్ని బ్లాకుల వద్ద ఆయా శాఖల అధికారులు, సిబ్బంది స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పిచ్చి మొక్కలను, చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసీలు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిపివో రాజ్యలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఏస్పీ



**పోరుమామిళ్ల /కడప, సెప్టెంబర్20 (అంకుశం పత్రిక):** కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరిని జిల్లా నూతన ఏస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లాలో జరుగుతున్న నేరచరిత్రను అరికట్టి, జిల్లాలో ప్రజలు శాంతి భద్రతలతో ఉండేలాగ ఎలా ముందుకు పోవాలి అన్న విషయం గురించి చర్చించుకున్నారు.

## రాజకీయాల్లో స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత



కాంగ్రెస్‌లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని కవిత అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను సంప్రదించలేదు. సీఎం ఎందుకలా అంటున్నారో తెలియదు.. భయపడుతున్నారేమో? కాళేశ్వరం అంశంలో తప్ప హరీశ్‌రావుపై నాకు వేరే కోపం లేదు. ఇరిగేషన్‌పై 2016లోనే కేటీఆర్‌కు సూచించాను. కిందిస్థాయి కమిటీ పరిశీలన, ఆమోదం లేకుండానే సీఎంకు ఫైళ్లు వెళ్లాయని చెప్పా. రాజకీయ పార్టీ ఏర్పాటుపై ఇంకా ఆలోచించలేదు. రాజకీయాల్లో ఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందే" అని తెలిపారు.


## పెద్దాయన ఇరిగినేని కి ఘనంగా నివాళులర్పించిన దారపనేని, మిత్ర బృందం



**కనిగిరి సెప్టెంబర్ 20 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం కనిగిరి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు 87వ జయంతి సందర్భంగా కనిగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం రాజకీయాలలో మకుటం లేని మహారాజుగా, పేదల పాలిటి పెన్నిధి గా, నియోజకవర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి, నీతికి, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం మా పెద్దాయన ఇరిగినేని అని దారపనేని పేర్కొన్నారు. తూర్పు కోడిగుడ్లపాడు సీనియర్ టిడిపి నాయకులు,మాజీ ఎంపీటీసీ సభ్యులు చెనికల పెదమాల కొండయ్య, తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు నూతంగి నారాయణ, నూతంగి నరసింహారావు, గుర్రం రామసుబ్బారావు, చెనికల చిన్న మాల కొండయ్య, నాగేశ్వరరావు, గోగుల వెంకటేశ్వర్లు, బొద్దు సుధాకర్, రవి తదితరులు ఘనంగా పెద్దాయన ఇరిగినేని కి ఘనంగా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఫ్లెక్సీలు లలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రింట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం-సి ఐ దొరరాజు

- ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో సమావేశంమైన సిఐ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 20:** ఫ్లెక్సీ లు, వాటిలో రాసే వాఖ్యలు, సినిమా కొటేషన్లు శాంతి భద్రతలకు ఎంత మాత్రం విఘాతం కలిగేలా ఉండకూడదనీ మండపేట రూరల్ సిఐ పి. దొర రాజు తెలిపారు. డాక్టర్ బి అర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి ఆదేశాలు మేరకు మండపేట రూరల్ పరిధిలో గల ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ దొర రాజు మాట్లాడుతూ ప్రింటింగ్ చేసే సమయంలో వివిధ వర్గాల వారిని, వివిధ మతాల వారిని రెచ్చ గొట్టే విధంగా, రాజకీయ నాయకులపైన అనుచిత వ్యాఖ్యలు చేసే విధంగా ప్రింటింగ్ చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పై విధంగా ప్రింటింగ్ చేయమని వచ్చిన వారి వివరాలు ప్రింటింగ్ చేయమని ఒత్తిడి చేసే వారి వివరాలు సంబంధిత ఎస్ ఐ కు తప్పకుండా తెలియ చేయాలని కోరారు. ఫ్లెక్సీ పైన ప్రింటింగ్ చేసే వారి వివరాలు ప్రింటింగ్ చేయాలని తెలిపారు. అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## ఈవీఎంల గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**, అంకుశం న్యూస్ సెప్టెంబర్ 20 ధర్మవరం:** మార్కెట్ యార్డు నందు ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఎన్నికల కమీషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం నెల వారి తనిఖీల్లో భాగంగా.. ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్ల భద్రతకు తీసుకుంటున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గోడౌన్ వద్ద సీసీ కెమెరా వ్యవస్థ, ఫైర్ సేఫ్టీ, 24 గంటల భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఈవీఎంల భద్రతలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, భద్రతా నిబంధనలపై అధికారులు కఠినంగా వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, ఇంచార్జ్ తహశీల్దార్ ఈశ్వరయ్య , గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా అండగా ఉంటా.

- త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితాన్ని గడపండి
- అనంత ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్రజలను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి సెప్టెంబర్ 20:** అనారోగ్య సమస్యలతో పాటు ఇరువర్గాలు మధ్య చోటు చేసుకున్న ఘర్షణలతో తీవ్రంగా గాయపడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పుట్టపర్తి నియోజకవర్గం చెందిన పలువురిని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి శనివారం పరామర్శించారు. ఆపదలో ఉన్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి టిడిపి కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. పుట్టపర్తి నియోజవర్గం బుక్కపట్నం మండలం కొత్తకోట పంచాయతీ చెందిన రామచంద్ర నల్ల మాడ మండలం సానేవారిపల్లి చెందిన ఆనంద్ ,నియోజకవర్గానికి చెందిన పలువురు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి వద్దకు మాజీ మంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి వెళ్ళి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య వివరాలను స్థానికంగా ఉన్న వైద్యులతో మాజీ మంత్రి అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సలహా మేరకు సకాలంలో మెడిసిన్స్ వాడి త్వరగా కోలుకొని ఆరోగ్య జీవితాన్ని గడపాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వైద్య చికిత్స పొందుతున్న బాధితులకు సూచించారు.

# బంగారు కుటుంబాలను గుర్తించాలి.






- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి- సెప్టెంబరు,20:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా పి4 బంగారు కుటుంబాలు, మార్గదర్శి కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందని, " బ్రెయిన్ చైల్డ్" కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సాయి ఆరామం ఫంక్షన్ హాలు నందు స్వర్ణాంధ్ర,2047 అమలుపై గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పి4 బంగారు కుటుంబాలు, మార్గదర్శి కార్యక్రమం ను ఎంతో గొప్ప ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు, గ్రామానికి సేవలు అందించడానికి, సమాజానికి మంచి చేయడానికి ఈ మార్గదర్శి బంగారు కుటుంబాలు పి4 కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందని అన్నారు. సమాజానికి ఏదో ఒక విధంగా సహాయపడాలని మనసు కలగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి అధికారులు సందీప్, రాజశేఖర్, సిపిఓ విజయ్ కుమార్, జిల్లా గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో ఈనెల 22న కలెక్టరేట్ లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక

- : జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 20 :** అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఈనెల 22వ తేదీన కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారుమీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

**ఈనెల 22వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

ఈనెల 22వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సాప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మారుస్తున్నాం

- స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 20:** అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మూడవ శనివారం సందర్భంగా నగరంలోని సూర్య నగర్ రోడ్ లో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత డివైడర్ల మధ్యలో మొక్కలు నాటారు. మొత్తం ఇవాళ ఒక్కరోజు 500 మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని అధికారులు ప్రజలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని.. ఇందులో భాగంగా ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. నగర పరిశుభ్రతలో ప్రజలు సహకరిస్తేనే సాధ్యమవుతుందన్నారు. చెత్త రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వేయవద్దని తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని సూచించారు. ఏడాది కాలంలోనే నగరంలో 95శాతం ప్లాస్టిక్ ని నిరోధించామని.. ఆరు నెలలుగా మున్సిపల్, విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పూర్తిగా ప్లాస్టిక్ రహితంగా మారుస్తామని.. ప్రజలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు రంగాచారి, పోతుల లక్ష్మీనరసింహులు, పిఎల్ఎన్ మూర్తి, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, టిడిపి సీనియర్ నాయకుడు సింగవరం రవి, మాజీ కార్పొరేటర్ రాజారావు, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, టిడిపి నాయకులు తమ్మినేని శ్రీవర్ధన్, గోపాల్ గౌడ్, రూపనగుడి రవి రాయల్, దాడి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

- గార్లదిన్నె మండల పరిధిలో క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన....






**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 20:** అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేయాలని ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ సూచించారుప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, అలాగే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనాన్ని పెంచి "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ " తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పేర్కొన్నారు. శనివారం ఉదయం గార్లదిన్నె మండల కేంద్రంలో శనివారం ఉదయం జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన మానవహారం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రతిజ్ఞ ద్వారా చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రతి మూడవ శనివారం ప్రతి గ్రామం, మున్సిపాలిటీ ప్రతి వార్డు లో పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామ పరిశుభ్రత మరియు పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటిని సంరక్షణ చేసి పచ్చదనాన్ని పెంచి "గ్రీన్ ఆంధ్రప్రదేశ్ "తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇదివరకే జిల్లాలోని అన్ని మండలాలకు సుమారు రెండు లక్షల 43 వేల మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని అందువల్ల సామాజిక బాధ్యతగా మొక్కలను విరివిగా పెంచాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఈ నెల థీమ్ లో భాగంగా గ్రీన్ ఆంధ్రప్రదేశ్ అనే నిదానంతో మొక్కలు నాటే కార్యక్రమంలో ప్రజలతో పాటు తాను భాగస్వాములు కావడం తనకెంతో ఆనందంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి బాధ్యతగా వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావన వాతావరణం బాగుంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు ముంటిమడుగు కేశవరెడ్డి, జడ్పీ సీఈవో శివశంకర్, డ్వామా పి.డి .సలీం బాషా, గుంతకల్లు ఆర్ డి ఓ కేశవ నాయుడు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనంత జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ను కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి.

- అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తా.

- అనంత జిల్లా నూతన కలెక్టర్ ఆనంద్.



**అంకుశం న్యూస్ అనంతపురం :20:** అనంతపురం జిల్లాను అందరి సహకారంతో అభివృద్ధి పథంలో నడిపిస్తానని అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అన్నారు అనంతపురం జిల్లా కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఓ.ఆనంద్ ను పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఆఫీసు లో ఉన్న కలెక్టర్ ఆనంద్ ను శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మాజీ డిజిపి శంకర్ రెడ్డి,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి లు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి సత్కరించారు. వెనుకబడిన అనంతపురం జిల్లాకు ఆనంద్ కలెక్టర్ గా రావడం ఎంతో గర్వకారణమని వారు కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు,పలు అభివృద్ధి కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగిస్తూ అనంత జిల్లా అభివృద్ధికి పనిచేసి ప్రజల మన్ననలు పొందేలా మీ పాత్ర పోషించాలని నూతన కలెక్టర్ ను వారు కోరారు. కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ ,అనంత జిల్లా తనకు కొత్త అయినప్పటికీ ఈప్రాంతం ,ఇక్కడి ప్రజలు ఎంతో ఇష్టమన్నారు. ఇలాంటి జిల్లాలో తాను కలెక్టర్ గా పనిచేయడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని,జిల్లా అభివృద్ధికి పనిచేస్తూ ,ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికారులు, ప్రజల సహకారంతో ప్రతి ఒక్కరితో కలసి మెలసి పనిచేసి జిల్లాను ప్రజల అభివృద్ధి బాటలో నడిపిస్తానని కలెక్టర్ ఆనంద్ ఈ సందర్భంగా వారితో తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## పెన్ ఓ పీలియా పెన్ షో ను ప్రారంభించిన కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్





**అంకుశం ప్రతినిధి విజయవాడ,సెప్టెంబర్ 20:** అందరి జీవితాల్లో కలాలు ఒక భాగంగా మారిపోయాయి. పుస్తకం ఏమి రాయలన్నా కలం లేకుండా కుదరదు.. పిల్లల్లోనే కాదు యువతలో కూడా రచనా, సృజనాత్మకత పెంపొందించేందుకు కలాలు మంచి నేస్తాలని కేశినేని ఫౌండేషన్ డైరెక్టర్ కేశినేని వెంకట్ అన్నారు. విజయవాడ పీవీపీ మాల్ రోడ్ లోని వి.హెచ్.ఎమ్. గ్యాలరీలో ఏర్పాటు చేసిన పెన్ ఓ పీలియా పెన్ షో కి శనివారం ముఖ్యఅతిథిగా హాజరైన కేశినేని వెంకట్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. వి.హెచ్.ఎమ్. ట్రేడర్స్ నిర్వాహకులు హరీష్ దేశాయ్,అనికేత, వియెన్ దేశాయ్, ముఖేష్ యెన్ దేశాయ్ లతో కలిసి షీఫర్ పెన్ ను విడుదల చేసారు. అనంతరం ఈ ప్రదర్శనలోని వివిధ రకాల పెన్నులను కేశినేని వెంకట్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా కేశినేని వెంకట్ మాట్లాడుతూ మాట్లాడుతూ కలాలు ప్రదర్శనతో పాటు చిన్నపిల్లలకు చేతి రాత పోటీలు నిర్వహించినందుకు అభినందనలు తెలిపారు. అలాగే చేతి రాత మంచి రాయటానికి కూడా నిపుణులతో చిన్నారులకు సలహాలు, సూచనలు అందించే ఏర్పాటు చేయిస్తే బాగుంటుందని సూచించారు. ఈ పదర్శనలో వుంచిన పెన్ లన్నీ బాగున్నాయన్నారు. పెన్ కలెక్షన్ హాబీ వున్న వాళ్లకి ఎంతో ఉపయోగం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ

## భూగర్భ జలాలను పెంచే నూతన విధాన ప్రాజెక్టు రిపోర్ట్ ను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కు అందించిన చైర్మన్ మురాలశెట్టి , వైస్ చైర్మన్ తమలంపూడి, డీసీలు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 20:** సాగునీటి సంఘాలు కేవలం కాలువలకే పరిమితం కాకుండా వారి పరిధిలో ఉన్న చెరువులు ఇతర జల వనరులు కాపాడడంతో పాటు వాటిని నీటితో నింపి భూగర్భ జలాలు పెంచే బాధ్యతలను దిశా నిర్దేశం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదేల పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు చెరువుల్లో భూగర్భ జలాలు పెంచే నూతన పద్ధతిని తయారుచేసి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి IAS కి అందించినవారిలో గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి,కాజులూరు డిసి లాకాని కృష్ణ చైతన్య ఎర్రపోతవరం డిసి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి, పసలపూడి చెందిన రామచంద్రాపురం డిసి నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి(బూలక్కగారికృష్ణ) కొమరిపాలెం డిసి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రూప రాజా పీ సి ఎం ఆర్ పాఠశాలలో ఘనంగా దసరా ఉత్సవాలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 20:** నాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పీ సి ఎం ఆర్ పాఠశాలలో దసరా పండుగను పురస్కరించుకుని దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు దుర్గాదేవి, మహిషాసురుడు,శ్రీరాముడు సీత, రావణాసురుడు వేషధారణలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ గారు మాట్లాడుతూ భారతదేశం అనేక సంస్కృతులు, సంప్రదాయాలు కలగలిపిన భూమి భారతదేశంలో హిందువులు జరుపుకొనే అతి పెద్ద పండుగలలో దసరా పండుగకు ఎంతో విశిష్టత ఉంది. ఈ దసరా పండుగ జరుపుకోవడానికి ఎన్నో పురాణ గాథలు ,చరిత్రలు ఉన్నాయి. వివిధ ప్రదేశాల్లో వివిధ రకాలుగా ఈ పండుగను జరుపుకుంటారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ దసరా పండుగ ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్ ,కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనపర్తిలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటిన యువ నాయకులు మనోజ్ రెడ్డి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 20:** అనపర్తి మండలం అనపర్తి సావరం సచివాలయం 5 వద్ద "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" గ్రీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, తమ ఇంటిని, కార్యాలయాలను, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అదే విధంగా పర్యావరణాన్ని పరిరక్షించాలని మొక్కులను నాటిన యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సచివాలయం 5 అధికారులు, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 22 న టీడీపీ యువనేత పరిటాల శ్రీ రామ్ పుట్టినరోజు వేడుకలు!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 20:** ధర్మవరం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీ రామ్ పుట్టినరోజు సందర్బంగా ఈ పుట్టినరోజు వేడుకలు ధర్మవరం పట్టణం లో ఘనంగా నిర్వహించాలని టీడీపీ శ్రేణులు నిర్ణయించడం జరిగింది. 22 వతేది సోమవారం ధర్మవరం టీడీపీ కార్యాలయం వద్ద అన్నదానం, ప్రభుత్వ ఆసుపత్రి లోరోగులకు పండ్లు, బ్రెడ్, పంపిణీ చేస్తారు. ధర్మవరం టీడీపీ శ్రేణులు ఈ మేరకు ధర్మవరం లో పరిటాల శ్రీ రామ్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేశారు. పట్టణం అంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ జన్మదిన వేడుకలు ధర్మవరం నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా జరుపుతున్నట్లు తెలిసింది. ముందుగా కొందరు అభిమానులు పరిటాల శ్రీ రామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ వేడుకలు విజయవంతం చేయాలని ధర్మవరం టీడీపీ నాయకులు రాష్ట్ర ఆగ్రో డైరెక్టర్ కమతం కాటమయ్య,పట్టణ టీడీపీ అధ్యక్షులు పరిసే సుధాకర్,శ్రీ శైలం పురుషోత్తం గౌడ్, అంబటి సనత్, నీలయ్య గారి ఫణి కుమార్, కిరోసిన్ పోత లయ్య, కత్తుల బాబ్జి, శ్రీ మతి కత్తుల సునీత, హిందూపురం టీడీపీ పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కనా వత్ హేమలత భాయ్, రాంపురం శీనా, మహిళా టీడీపీ నేత జయలక్ష్మి.తదితరులు పిలుపు నిచ్చారు.

## హెల్త్ క్లినిక్ పరిశీలన చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్



**అంకుశం న్యూస్ ధర్మవరం- సెప్టెంబరు,20:** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ధర్మవరం మండలంలో గల ఒక క్లినిక్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు చేసిన జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్. శనివారం ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామంలో హెల్త్ క్లినిక్ ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా క్లినిక్కు ఎంత మంది రోగులు వస్తున్నారని, ఎంతమంది గర్భవతులు ఉన్నారని వారి వివరాలను సంబంధిత రిజిస్టర్ నందు నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి వివరాలు తెలుసుకున్నారు. హెల్త్ క్లినిక్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. డాక్టర్ ఏ సమయం వచ్చేది తెలపాలని తదుపరి ఏ సమయంలో అందుబాటులో ఉండేది సూచిక బోర్డును ద్వారా తెలిపి సమయానికి రోగులకు వైద్యం అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్టీవో హెల్త్ క్లినిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.